సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 24 | మార్చి | 2024 | పేజీలు : 10



## కిష్టాపురం చెక్ పోస్ట్‌ను పరిశీలించిన సిపి అంబర్ కిషోర్ జా



2 లో



# కాంగ్రెస్‌లో హైరానా...!

- తెరపైకి కమ్యూనిస్టు పొత్తు అంశం
- వరంగల్ ఎంపి స్థానంపై సిపిఐ గురి
- ఇండియా కూటమిలో సీపీఐ ఉందని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా ప్రకటన
- ఢిల్లీలో సిపిఐ అగ్ర నేతలను ఇప్పటికే కలిసిన బీఆర్ లెనిన్
- హస్తం ఆశావహుల్లో మొదలైన టెన్షన్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 23, మేజర్ న్యూస్: వరంగల్ లోక్ సభ స్థానం పై సిపిఐ గురి పెట్టింది. ఉభయ కమ్యూనిస్టులతో కాంగ్రెస్ పొత్తు అంశం వరంగల్ లోక్ సభ కు టి కెట్ ఆశిస్తున్న వారిలో టెన్షన్ పుట్టిస్తోంది. కాంగ్రెస్ పార్టీ తో పొత్తు ఉంటుందని ఇండియా కూటమిలో సిపిఐ ఉందనిఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా ప్రకటించారు. వరంగల్ లోక్ సభ నుండి పోటీకి సిద్ధమైన బీఆర్ లెనిన్ ఢిల్లీలో సిపిఐ అగ్ర నేతలను ఇప్పటికే కలిశారు. ఇండియా కూటమి పక్షాన సీటు కేటాయించాలని గట్టిగా పట్టు బడుతున్నామని ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయనకు సూచించడం హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ కడియం కావ్యను వరంగల్ ఎంపి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరు పోటీకి దిగుతారు. కమ్యూనిస్టులతో పొత్తు ఉంటుందా అనే అంశం పై చర్చ జరుగుతోంది మిగతా 2లో..



## ఇన్స్పెక్టర్ సస్పెన్షన్

సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన ఐజి

2 లో






## బాధితులకు అండగా న్యాయసేవాధికార సంస్థ

న్యాయ సహాయం కావాలనుకునేవారు నేరుగా సంప్రదించవచ్చు

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి

5 లో

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

2 లో





## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 23 ,మేజర్ న్యూస్: పదో తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం తనిఖీ చేశారు. హనుమకొండ జిల్లా కాజీపేట దర్గాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి వార్షిక పరీక్ష కేంద్రాన్ని , అదేవిధంగా కాజీపేట సోమిడి లోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను గురించి పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిం టెండెంట్లు, ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ బావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో భక్తుల సందడి



మంగపేట, మార్చి 23, సూర్య(మేజర్ న్యూస్):రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం శనివారం శలవు దినం కావడంతో భక్తులతో నిండిపోయింది. రెండు తెలుగు రాష్టాలతో పాటు ఇతర రాష్టాల నుంచి సైతం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామి వారి ప్రత్యేకతను ఆలయ విశిష్టతను వివరించారు.

# కాంగ్రెస్‌లో హైరానా...!

మొదటి పేజీ తరువాయి..

ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇస్తే వరంగల్ ఎంపి స్థానం కేటాయిస్తారా అంశం పై ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ నేతలు మాత్రం తామే పోటీలో ఉంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే లోక సభ ఎన్నికల నేప థ్యంలో ఓట్లు చీలకుండా ఉండేందుకు అందివచ్చిన ప్రతి అంశం సద్విని యో గం చేసుకొని మెజార్టి స్థానాలను గెలుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టాన పెద్దలు కూడా ఎప్పటిక ప్పుడు దిశా నిర్ధేశం చేస్తునే ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో కమ్యూనిస్టులకు కొంత బలం ఉండడం సిపిఐ వరంగల్ లోక్ సభ సీటును ఆశిస్తుండటంతో అసలేం జరుగుతుందోనని ఆరా తీసే పనిలో కాంగ్రెస్ నేతలు నిమగ్నమయ్యారు.

### వరంగల్ ఎంపి సీటు కై సిపిఐ పట్టు....

వరంగల్ ఎంపి సీటుకు సిపిఐ పట్టు పడుతుంది. ఢిల్లీలో సిపిఐ అగ్రనేతలను వరంగల్ స్థానం నుండి పోటీకి సిద్దమైన బీఆర్ లెనిన్ కలిశారు. ఇండియా కూటమి పక్షాన వరంగల్ సీటు సిపిఐకి కేటాయించా ల్సిందిగా కాంగ్రెస్ అధిష్టానాన్ని సీపిఐ కోరుతున్నట్లు చెప్పారు. ఇండియా కూటమిలో భాగంగా తెలం గాణ, ఆంధ్రప్రదేశ్ రాష్టాలలో ఒక్కో సీటును సిపిఐ అడుగుతుం డడం తో కాంగ్రెస్ హై కమాండ్ సానుకూలంగా స్పందించే అవకాశం ఉందని సిపిఐ నేతలు తెలి పారు. అంతేకాకుండా వరంగల్ ఎంపి స్థానంలో తాము బరిలో ఉంటామని సిపిఐ నేతలు ప్రతిపాదిం చినట్లు తెలిసింది. అయితే ఈ విషయాన్ని కాంగ్రెస్ ఇంకా తేల్చలేదు. కానీ చర్చలు జరిగాయనే సమాచారంతో ఉమ్మడి జిల్లాలోని టికెట్ ఆశిస్తున్న కాంగ్రెస్ నేతల్లో ఆందోళన మొదలైంది. ఒక వైపు పార్టీలోనే టికెట్ల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఉండగా పొత్తు తో అసలుకే ఎసరు వస్తుందనే భయం వారిని వేధిస్తోంది.

### అశావహుల సంఖ్య ఎక్కువే...

వరంగల్ లోక్ సభ స్థానం ఎస్సీ రిజర్వ్ కావడంతో రాష్ట, జిల్లా నేతలు దృష్టి సారించారు. కాంగ్రెస్ పార్టీ తరుపున వరంగల్ లోక్ సభ నియోజ కవర్గం నుంచి పోటీ చేసేందుకు 64 మంది దరఖా స్తులు చేసుకున్నారు. అద్దంకి ద యాకర్, దొమ్మాటి సాంబయ్య,పెరుమాండ్ల రామకృష్ణ, సింగపు రం ఇందిర, ఎంపి పసునూరి దయాకర్, హరికోట్ల రవి, డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ నమిండ్ల శ్రీనివాస్ తదితరులు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

## కిష్టాపురం చెక్ పోస్ట్‌ను పరిశీలించిన సిపి అంబర్ కిషోర్ జూ

రాయపర్తి మార్చి 23 (మేజర్ న్యూస్ సూర్య) : పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ అక్రమంగా తరలిస్తున్న నగదును నివారించడం కోసం ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ లను శనివారం వరంగల్ సిపి అంబర్ కిషోర్ జూ రాయపర్తి పోలీస్ స్టేషన్ సరిహద్దులోనికృష్ణాపురం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అధికారులతో సిపి మాట్లాడారు తనిఖీలలో తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు పలు సూచనలు చెక్ పోస్ట్ అధికారులకు సూచించారుచెక్ పోస్ట్ వద్ద ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు చెక్ పోస్ట్ వద్ద నిరంతరం ఎప్పటికప్పుడు తనిఖీలు ముమ్మరంగా చేయాలన్నారు తనిఖీలు నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా నగదు ఓటర్లను ప్రభావితం చేసే వస్తువులు దొరికినట్లయితే వారిపై కేసు నమోదు చేసి సీజ్ చేయాలన్నారు ఆయన వెంట చెక్ పోస్ట్ ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్ ఎస్సు వడ్డె సందీప్ తదితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటానికి సిద్దం కావాలి

### పరకాల ఏఎంసి మాజీ డైరెక్టర్ నక్క చిరంజీవి



పరకాల, మార్చి 23, సూర్య న్యూస్: భగత్ సింగ్ స్ఫూ ర్తితో మతోన్మా దంపై పోరాటానికి సిద్దం కావాలని ప రకాల వ్యవ సాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ నక్క చిరం జీవి అన్నారు. భగ త్ సింగ్ మాట ల్లోనే చెప్పాలంటే ఈ పోరాటాలు మాతోనే ప్రారంభం కాలేదని , మాతోనే అంతం కావు ఒక వ్యక్తిని వేరోక వ్యక్తి, ఒక జాతిని వేరోక జాతి దోచుకోవడానికి వీలులేని న్యాయసమ్మతమైన సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థ నిర్మించబడే వరకు కొనసాగుతాయని చెప్పారని తెలిపారు. దేశ ప్రజలకు వారి ఐక్యత కు భగత్ సింగ్ జీవితం ఒక నిదర్శనమిని ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని నక్క చిరంజీవి అన్నారు.

# ఇన్స్‌స్పెక్టర్ సస్పెన్షన్

## సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన ఐజి

హనుమకొండ, మార్చి 23, మేజర్ న్యూస్: మైనర్ బాలిక పై లైంగిక దాడి కి యత్నించి ఫోక్సో కేసులో అరెస్టు అయిన భూపాలపల్లి జిల్లా సైబర్ క్రైం ఇన్స్ స్పెక్టర్ బండారి సంపత్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ ఎవి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి జిల్లాలో సైబర్ క్రైం ఇన్స్ స్పెక్టర్‌గా పని చేస్తున్న బండారి సంపత్ కుమార్ గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కేయూసి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వహించే సమయంలో ఒక మహిళతో పరిచయం ఏర్పడిందని చెప్పా రు. సదరు మహిళ కేయూసి పోలీస్ స్టషన్ పరిధిలోనే ఓ కాలనీ లో నివాసం ఉంటుంది. ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ పరిచయంతో మహిళ కాపురంలో గొడవలు రావడంతో భర్త తో దూరమైన మహిళ తో ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ సహా జీవనం చేయసా గాడు. దీనితో మహిళా భర్త గతంలో వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యా దు చేయగా సంపత్ కుమార్‌ను అప్పటి సిపి రంగనాథ్ వీఆర్‌కు అటాచ్ చేశారు. కొద్ది రోజుల తరువాత సంపత్ కుమార్ కు ఇన్స్ స్పెక్టర్‌గా పదోన్నతి పై భూపాలపల్లి జిల్లా సైబర్ క్రైం ఇన్స్ స్పెక్టర్‌గా విధుల్లోకి చేరారు. ఇన్స్ స్పెక్టర్ సంపత్ సదరు మహిళ వద్ద కు వస్తు పోతున్న క్రమంలో సంపత్ దృష్టి మహిళ కుమార్తె పై పడింది. సంపత్ కుమార్ బాలిక పై అత్యాచారానికి యత్నించాడు. సదరు మహిళ కేయుసి పోలీసు లకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ అనంతరం ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ పోలీసులు ఫోక్సో కేసు కింద అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. భద్రత కల్పించాల్సిన పోలీస్ అధికారి బాలిక పై అత్యాచారానికి యత్నించినందుకు ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ పై శాఖ పరమైన తీసుకునే చర్యలో భాగంగా భూపాలపల్లి సైబర్ క్రైమ్ ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ ను సస్పెండ్ చేస్తున్నట్లు మల్టీ జోన్ 1 ఐజీ ఎవి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసిన గొప్ప విప్లవకారుడు భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల 93 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో భగత్ సింగ్ , రాజ్ గురు ,సుకుదేవ్ ల 93 వర్ధంతి వేడుకలను ఏఐ ఎఫ్ డి ఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య )ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడారు. యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, హెచ్ఎం గోదా దేవి, ఉపాధ్యాయులు శిరీష, కవిత, సరస్వతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పక్షాలే లక్షంగా మోడీ జేబు సంస్థగా ఈడి కేంద్ర ఏజెన్సీలతో దాడులు అమానుషం




## సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

మహబూబాబాద్, రూరల్, మార్చి 23, మేజర్ న్యూస్ (సూర్య): ఈ రోజు సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షత వహించగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలోలోక్ సభ అసెంబ్లీ ఎన్నికలు తేదీలు దగ్గర పడుతున్న నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి నేతృత్వంలో లోని ఎన్డీయే ప్రభుత్వం ఎలాగైనా మళ్ళీ అధికారంలోకి రావడానికి చూస్తున్నది 400 కు పైగా సీట్లు గెలవడమే లక్షంగా పెట్టుకున్నదని అన్నారు సిద్ధాంత పార్టీ గా గొప్పలు చెప్పుకునే ఆ పార్టీ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుంది అన్నారు ప్రతిపక్ష పార్టీ నేతలను వేటాడేందుకు బీజేపీ ప్రభుత్వం ఎన్ పోర్స్మెంట్ డైరెక్టర్ ఈడి ను ఉపయోగిస్తుందని అన్నారు లోక్ సభ ఎన్నికల ముందు బీజేపీ వ్యూహం రాజకీయంగా ప్రతిపక్ష పార్టీలను తమ గుప్పెట్లో పెట్టుకొని యత్నాలు చేస్తున్నదని అన్నారు లిక్కర్ స్కామ్ లో ఇప్పటికే కేజ్రీవాల్ సహా పలువురు ముఖ్య నేతలను అరెస్టు చేశారు భూ.కుంభకోణం లో జార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్ మహారాష్ట్ర లో సంకీర్ణ ప్రభుత్వంలోకి అజిత్ వర్గం తమిళనాడు లో డీఎంకే నాయకులపై దాడులు ఇండియా కూటమిని బలహీన పర్చే యత్నంలో భాగంగా ఈ దాడులు చేస్తున్నారని విమర్శించారు లిక్కర్ పాలసీ కేసులో ఏ పాత్రలేని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్టు చేయడం దుర్మార్గం అని అన్నారు మోడీ హఠావో దేశ్ బచావో బీజేపీ విభజన




రాజకీయాలు సిగ్గు చేటు భారత దేశంలో లోని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నది అన్నారు రాజ్యాంగ పారంగా ఎన్నికల్లో ప్రజాలచే ఎన్నికోబడినా ప్రభుత్వలను కులగొట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వన్నీ ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు గమనిస్తున్నారని రాబోయే లోక్ సభ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం ప్రజల చేతిలో కూలిపోవడం ఖాయమని అన్నారు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సుర్ణపు సోమయ్య అల్లి శ్రీనివాస్ రెడ్డి రావుల రాజు నగన్న పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

ఖానాపూర్ మర్చి 23, సూర్య న్యూస్ : భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రైతు సంఘం అశోక్ నగర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ,దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులు వారన్నారు. జలియన్ వాలీబాగ్ దురంతంతో ప్రభావితమైన ఆయన జీవితం. స్వాతంత్ర్యం కోసం పార్లమెంటు పై పొగబాంబులతో దాడి చేసి బ్రిటీష్ వారిని భయపెట్టాడన్నారు. తన సిద్ధాంతాలను కోర్టు నుంచి ప్రజలకు చేరవేసేందుకు ఉపయోగించుకున్నారు. మతోన్మాదం ఈ దేశానికి చాలా ప్రమాదకరమైనదని నాడే ఆయన చెప్పారన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పౌరసత్వ చట్టా సిఏఏ అమలు చేస్తూ ప్రజలను మతాలవారీగా విడదీసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని,ఈ మతోన్మాద ఆలోచనలు తిప్పి కొట్టాలని అన్నారు. భగత్ సింగ్ ఉరిశిక్ష సమయంలోనూ భయపడలేదని నేను పోతే నాలాంటి భగత్ సింగ్ లు వేలాది మంది పుడతారు. ఈ దేశాన్ని బ్రిటిష్ వాడి దాస్య సృంఖలాల్లో నుంచి కాపాడుకుంటారని చెప్పారన్నారు.ఈ దేశంలో కుల ,మత ,పేధ ,ధనిక తారతమ్యాలు లేకుండా బ్రతకాలంటే సోషలిజమే మార్గమని చెప్పారన్నారు. ఆయన ఆశయ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ




యువత ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు.బీజేపీ,మోడీ నిజమైన దేశభక్తులైతే భగత్ సింగ్ కి భారతరత్న ఎందుకు ప్రకటించారు అన్ని,భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్ధులు,యువత పోరాడాలనీ ఆయన పిలునిచ్చారుఅని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు, వృత్తి సంఘాల నాయకులు ముంజాల సాయిలు,రైతు సంఘం నాయకులు పిండి రాములు, చింత కింది తిరుపతి, ముంజాల రమేష్,పిండి ఉమేష్,పిన్నింటి శ్రీకర్,గదారి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలు స్త్రీలు,బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

## ఐసిడిసిఎస్ సూపర్వైజర్ శారద

డోర్నకల్ మార్చ్ 23: మేజర్ న్యూస్ (సూర్య): గర్భిణీ స్త్రీలు,బాలింతలు పౌష్టిక కరమైన ఆహారాన్ని తీసుకోవాలని తద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని డోర్నకల్ ఐసిడిసిఎస్ సూపర్వైజర్ శారద తెలిపారు. డోర్నకల్ పంపు బావి తండా 1 లో ప్రత్యాతండా,ఎస్సీ.బీసీ కాలనీ ,సిగ్నల్ తండా లచ్చతండా,కిరీటాపురం బంకట్ సింగ్ తండా,అంబేద్కర్ నగర్, సీతా రాంపురం, బంజర అంగన్వాడి సెంటర్ల లో శనివారం పౌష్టిక వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శారద మాట్లాడుతూ రాగులు సజ్జలు,కొర్రలు,జొన్నల్లో విటమిన్స్ ఎక్కువ ఉంటాయని వాటితో పాటు ఆకుకూరలు, కూరగాయలు కూడా తింటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.చిన్నపిల్లలకు వేడి చేసి చల్లార్చిన మంచినీళ్లను వడగట్టి తాపించాలని తెలిపారు. నూనె పదార్థాలు ఫ్రై లు తగ్గించాలని ఎక్కువ తినొద్దని గర్భిణీలకు,బాలింతలకు సూచించారు. పరిసరాల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటే అంటూ వ్యాధులు రావని తెలిపారు కార్యక్రమంలో గర్భిణీలు వాణి,లక్ష్మి,ఉమాదేవి శ్రీదేవి,నిర్మల,సరోజ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# 34వ సారీ రక్తదానం చేసిన వరంగల్ పోలీస్

## కానిస్టేబుల్ కన్నె రాజు స్విమ్మర్ రాజు



ఖానాపూర్ మర్చి 23, సూర్య న్యూస్ : వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్లో సిటీ ఆరమ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా , ఖానాపురం మండలం ,రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమార స్వామి - రామలీల దంపతులు పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ ఈరోజు తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కోసం శనివారం రోజు మా యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ , రాజ్ గురు ,సుఖ్ దేవ్ 93 వ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో 34వ సారి రక్తదానం చేయడం జరిగింది. నేను చేస్తున్న ఈ రక్తదాన చైతన్య కార్యక్రమంలో భాగంగా మీ అందరి సహాయ సహకారాలతో గత 19 సంవత్సరాలు నుండి నేను 34సార్లు రక్తదానం చేయడం జరిగింది. ఇప్పటి వరకు 98,000 మందికి పైగా రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. ఇప్పటివరకు అత్యవసర సమయంలో ఉన్న వారి కోసం , తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కోసం 54 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ అత్యవసర సమయంలో ఉన్నవారికి రక్తదాతల అందరి సహకారంతో 17,169 మంది కీ ఉచితంగా రక్తం అందించడం జరిగింది. అదేవిధంగా ( కోవిడ్ - 19 ) కరోన సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి ,కరోన బారిన పడిన వారికి 235 మందికి ఉచితంగా ప్లాస్మా అందించడం జరిగింది.నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న వరంగల్ పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులకు ,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు , రక్తదాతలకు ,నామిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్వి రెడ్డి

తొర్రూర్ మార్చ్ 23 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ నుండి శనివారం పాలకుర్తి నియోజకవర్గం నాయకులతో కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమా నుల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి. నిరంజన్ రెడ్డి ,తొర్రూర్ డి.సి.సి.బి చైర్మన్ కాకిరాల. .హరిప్రసాద్ రావు మరియు తొర్రూర్ వైస్ ఎంపీపీ హనుమాండ్ల తిరుపతిరెడ్డి ల తో హైదరాబాద్ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో సీఎం రేవంత్ రెడ్డిని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నారు. సీ ఎం. రేవంత్ రెడ్డికి శాలువా కప్పి పాలకుర్తి నియోజకవర్గం సమస్యల అభివృద్ధి పై చర్చించినారు.

## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ రాజు గురు సుకుదేవ్ వర్ధంతి



భూపాలపల్లి టౌన్ మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య:ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ రాజు గురు సుకుదేవ్ వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ రాజ్గురుశుగ్దేవ్ ల పాత్ర చిరస్మరణీయమని ఈ సందర్భంగా అన్నారు. భారతదేశంలో ఉన్న యువకులు ఈ అగ్ని పథకాన్ని రద్దు చేసే విధంగా ప్రమాణం చేసి భగత్ సింగ్ రాజ్ గురు ల పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మట్టేవాడ సురేశ్, అఖిల్, తిలక్ చారి, అజయ్, రాజు,ప్రేమ్,విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ నిరంకుశ దొరనులను నిరసించాలి

**ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అక్రమ అరెస్టులను ఖండించండి.**

**మోడీ సర్కార్ను గద్దె దించండి : సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు**




భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 23 మేజర్ న్యూస్: మోడీ ప్రభుత్వ నిరంకుశ దొరనులను నిరసించాలనిఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అక్రమఫ అరెస్టులను ఖండించాలనిమోడీ సర్కార్ను గద్దె దించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య అధ్యక్షతన జరిగింది. విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి బంధు సాయిలు మాట్లాడుతూ, మోడీ సర్కార్ ను వెంటనే జరగబోయే ఎన్నికల్లో గద్దె దించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గుజరాత్ గోద్రా ఘటనకు బాధ్యుడైన నరహంతక నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో ఈ 10 సంవత్సరాల కాలంలో ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నాడని ఆయన అన్నారు ఉద్యమకారులను అణచివేస్తున్నాడని మేధావులను జైల్లో పెడుతున్నాడని బ్రిటిష్ కాలం నాటి నల్ల చట్టాలను అమలు చేస్తున్నాడని ఈడీలను ఐటీలను సిబిఐ లను తమ జేబు సంస్థగా ఉపయోగించుకుంటున్నాడని సాయిలు ఈ సందర్భంగా అన్నారు.

గవర్నర్ వ్యవస్థ ద్వారా ప్రతిపక్ష పార్టీలను లొంగదీసుకుంటున్నాడనితన మాతృ సంస్థ అయినా ఆర్ఎస్ఎస్ విధానాలను భారతదేశంలో అమలు చేస్తున్నాడని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి దాని స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్నాడని చరిత్రను మొత్తం వక్రీకరిస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు.

# ఎంజీఎం పాఠశాలలో ముందస్తు హోళి

గణపురం మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో వివిధ రకాల రంగులు పూలతో విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా శనివారం ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ హోళి పండుగను భారతదేశ ప్రజలు ప్రతి ఏటా పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజు జరుపుకుంటారని హోళి అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని, ఈరోజు రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోళి కి ముందు రోజు కాముని దహనం పేరుతో చలిమంటలు వేయడం ఆనవాయితీ అని, సుఖం, దుఃఖం, సంతోషం, విచారం వీటన్నింటి మేలు కలయికే మన ఈ రంగుల జీవితం అని అన్నారు అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ ఆశలకు విరుద్ధంగా కొనసాగుతున్న నల్ల దొరల అధికారం

## పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్

## ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు

నెల్లికుదురు మార్చి23 మేజర్ న్యూస్(సూర్య): కార్మికుల కర్షకులఅధికారం కోసంపోరాడి అమరుడైన భగత్ సింగ్ఆశలకు విరుద్ధంగా నల్లదొరల అధికారం కొనసాగుతుంద నిమహబూబాబాద్ జిల్లాప్రగతిశీలప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లాప్రధానకార్యదర్శి ఇరుగుఅనిల్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోపివైఎల్, పిడిఎస్యు సంఘాల ఆధ్వర్యంలోస్వాతంత్ర సమరయోధులు యువ కిశోరాలుషాహిద్ భగత్ సింగ్,రాజుగురు,సుకుదేవ్ 93 వ వర్ధంతి వేడుకలలోభాగంగా చిత్రపటానికిపూలమాలలువేసి,నివాళులు అర్పించారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనపోయి స్వదేశీభూస్వామ్యవ్యాపార వర్గాలుఅధికారంలోకి రావాలనిపోరాడలేదని కార్మికుల కరకుల అధికారం కొరకుపోరాడి 1931మార్చి 23నఅమరుడైన భగత్ సింగ్ ఆశలకు విరుద్ధంగా నల్లదొరలకుఅధికారంవచ్చిందని అన్నారు. నేటిప్రజాస్వామ్యంలో ప్రజల పరిస్థితిదిగజారిపోయి,భగత్ సింగ్ ఆశయాలు నెరవేరకుండా పోయాయనిఅన్నారు.భగత్ సింగ్ ఆశయాలను ప్రజల్లోకిప్రచారం చేస్తూవిద్యార్థుల ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో




పిడిఎస్యు,పి వై ఎల్ నాయకులుగణేష్,స్టాలిన్,రోహిత్,రాజు,బన్నీ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

## ఇద్దరిపై కేసు నమోదు

చిట్యాల, మార్చి 23 మేజర్ న్యూస్: మండలంలోని కాల్వపల్లి మానేరు వాగునుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గంధమనేని శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని జడల్ పేట గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అటువైపు వస్తున్న ఒక ట్రాక్టర్ ను నిలిపి తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రేగొండ మండలం మడతపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ జలుగురి చిరంజీవి, లింగాల గ్రామానికి చెందిన యజమాని రాదండి కుమారస్వామి లపై కేసు నమోదు చేసిన ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు అండగా

# న్యాయసేవాధికార సంస్థ

### న్యాయ సహాయం కావాలనుకునేవారు

### నేరుగా సంప్రదించవచ్చు

### జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ

### కార్యదర్శి కే. జయరాం రెడ్డి




భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 23 మేజర్ న్యూస్: ఎస్సి ఎస్టీ లు మహిళలు, చిన్న పిల్లలు, వయో వృద్ధులు, ఆర్థికంగా వెనుకబడిన వారు ఎవరైనా ఉచిత న్యాయ సహాయాన్ని పొందాలనుకుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక చైతన్య డిగ్రీ , పీజీ మహిళా



కాలేజీలో శనివారం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరై జడ్జి మాట్లాడుతూ యువతీ యువకులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎటువంటి తగాదాలకు పోకుండా అందరూ రాజి మార్గంలో సాగాలని ప్రశాంతంగా జీవించాలని జడ్జి గ సూచించారు. అనివార్య కారణాలవల్ల ఎవరికైనా సమస్య వచ్చినట్లైతే న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

### ఇద్దరి పై కేసు నమోదు

ఏటూరునాగారం. మార్చి 23. మేజర్ న్యూస్ సూర్య : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికి నిబంధనలను ఉల్లాఘించి అక్రమంగా తరలిస్తున్న 68700 రూ..మద్యాన్నిపట్టుకుని సీజ్ చేశారు. ఏక్సైజ్ శాఖ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లోక్సభ ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాదికారుల అదేశాల మేరకు ఏటూరునాగారం అటవీ శాఖ చెక్ పోస్ట్ వద్ద వాహనా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఈ సందర్బంలో అటువైపు వస్తున్న టాటా ఇండికా కారును అపి తనిఖీ చేయగా అందులో అక్రమంగా మద్యంను తరలిస్తున్న ఇద్దరు కొండా.మహేందర్, ముక్కెర రవళి వద్ద నుండి 68700 రూ.. మద్యం పట్టుకుని సీజ్ చేశామన్నారు. అక్రమంగా మద్యం తరలిస్తు పట్టుబడిన ముక్కెర రవళి, కొండా మహేందర్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అయితే ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఈ తనిఖీలలో ఏక్సైజ్ సీఐ ఏల్. రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ సందీప్,కానిస్టేబుల్ తిరుపతి,నవీన్,నాగరాజు,వీరన్న,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## పాఠశాల ఫ్రిడ్జ్‌కు మరమ్మతులు



గణపురం మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ ప్రభుత్వ సెకండరీ పాఠశాల లో ఉన్న కూలింగ్ వాటర్ ఫ్రిడ్జ్, టాప్స్, సింగ్స్, చెడిపోవడంతో జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మరమ్మతులు చేశారు. వేసవికాలం కావడంవల్ల విద్యార్థులు తాగడానికి నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ ఐలి మారుతి ఆధ్వర్యంలో మరమ్మతులు పూర్తి చేయించి వాడుకలోకి తెచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ యూత్ఇన్చార్జ్ చింతకింది రాజు, ఫౌండేషన్ చెల్పూర్ గ్రామ ప్రెసిడెంట్ అంకాల సాయి, బుక్క రవి, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఎంసీపీఐ (యు) ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల వర్ధంతి

కేసముద్రం, మార్చి 23, మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే ఏరియాలో శనివారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించా రు.ఎంసీపీఐ (యు) పార్టీ మండల కార్యదర్శి ఎస్కె సలీం, బీసీ జాక్ మండల కో కన్వీనర్ సామల నరసయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారిని ఉద్దేశించి ఎంసీపీఐ (యు)పార్టీ మహబూబా బాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిని తరిమికొట్ట డానికి వారు సమావేశం జరుపు కుంటున్న పార్ల మెంటులో బాంబు విసిరి భయకంపితుల్ని చేసిన దీశాలురు అని అన్నారు.వారు1931 మార్చి 23న ఉరి తీయబడ్డారని, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వారి ఆశయ సాధన కోసం వారి పోరాటాలను ఆదర్శంగా తీసుకొని సబ్బండ వర్గాల ప్రజానీకం గొంతెత్తి హక్కుల కొరకు పోరాడాలని కంచ వెంకన్న అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసిటి యు నుండి సముద్రాల మల్లయ్య, గంద్రకోటి యాకన్న, ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చా నాయక్, మండల నాయకులు దయ్యాల కుమార్, ఏఐఎఫ్డివై నుండి ధరావత్ రమేష్, బీసీ జాక్ మండల కన్వీనర్ కొలిపాక వెంకన్న,ఐలయ్య, రవి, రాజు, సత్తి, కేవ్లా, చిట్ల సాంబ, శ్రీకాంత్ తదితరు లు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి

కేసముద్రం, మార్చి 23, మేజర్ న్యూస్ (సూర్య): చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,చట్టం దృష్టిలో అందరూ సమానమని, చట్టాన్ని ఉల్లంఘిస్తే శిక్షలు తప్పవని మహబూబాబాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి అన్నారు. శనివారం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సుకు అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి హాజరై మోటారు వాహనాల చట్టం గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు,ఇన్సూరెన్స్ తీసుకోవాలని,హెల్మెట్ తప్పకుండా ధరించాలని అది మీకు మీపైన ఆధారపడిన మీ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఆటోలో వెళ్లినప్పుడు డ్రైవర్ తో పాటు నలుగురు మాత్రమే ప్రయాణించాలని, అంతకంటే ఎక్కువ మంది ప్రయాణించకూడదని, అనుకోని ప్రమాదం సంభవిస్తే ఇన్సూరెన్స్ కవరేజ్ రాదని మీరు మీ కుటుంబ సభ్యులు వీధిన పడతారని అన్నారు. పోక్సో చట్టం గురించి మాట్లాడుతూ..ఈ మధ్యకాలంలో ఆడపిల్లలు ప్రత్యేకంగా స్త్రీల పైన అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని, తెలియని వ్యక్తుల పట్ల ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని న్యాయమూర్తి తిరుపతి తెలిపారు. మెయింటెనెన్స్ చట్టం గురించి వివరిస్తూ ఈ రోజుల్లో చాలామంది కనిపెంచిన తల్లిదండ్రులను,కట్టుకున్న భార్యను, పిల్లలను నిర్లక్ష్యం చేస్తూ వారిని వదిలేస్తున్నారని అలాంటి బాధితులు ఎవరైనా ఉంటే 125 సిఆర్పిసి క్రింద భరణం కోరే హక్కు ఉంటుందని తెలియజేశారు.ఉచిత న్యాయ సహాయం గురించి జడ్జి వివరిస్తూ ఎవరైనా బాధితులు తమ తమ ఆర్థికలేమి కారణాల వలన న్యాయాన్ని పొందలేక పోయినట్లయితే, న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని కారణంగా న్యాయాన్ని పొందలేకపో యినట్లయితే వారు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయవాదిని నియమించుకుని న్యాయాన్ని పొందవచ్చునని తెలి పారు.సదస్సు జరుగు తున్న సందర్భంలో గ్రామ ప్రజలు తమ గ్రామములో వీధి కుక్కలు,కోతుల బెడద



ఎక్కువగా ఉందని వాటి బారి నుండి గ్రామస్తులను కాపాడే విదంగా చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తికి విన్నవించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు,కేసముద్రం ఎస్ ఐ ఎం.వంశీధర్, కానిస్టేబుల్స్ సత్యనారాయణ,కోర్టు కానిస్టేబుల్ నరేందర్ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫార్మ్-6 ఓటర్ల దరఖాస్తుల పరిశీలన

**ప్రజాపాలన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి**

**గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీరు సమస్య లేకుండా పక్కా ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్, మార్చి 23, సూర్య న్యూస్: జనగామ జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. రికార్డు రూంను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఫార్మ్-6 ఓటర్ల దరఖాస్తుల స్వీకరణ గురించి ఆరా తీశారు. డూప్లికేట్, మరణించిన, డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ధరణి





పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే రికార్డులను డిజిటైజ్ చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి, ప్రజాపాలన దరఖాస్తుల సవరణ, ఎన్ని దరఖాస్తులు ఆధార్ తో అనుసంధానం చేశారని, సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈజీఎస్ పని భృతి గురించి ఆరా తీసి, పెండింగ్ పనులన్నీ గడువు లోగా పూర్తవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో తాగునీరు సమస్య లేకుండా పక్కా ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవికాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిరంతరం తాగునీరును అందించాలన్నారు. గ్రామాల్లో ఉన్న చేతి పంపులు, బోర్లు, మంచినీటి బావులు, తదితర వాటర్ సప్లై వనరుల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆయన ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈజీఎస్, శానిటేషన్ పనులపై యాక్షన్ ప్లాన్ లను త్వరగా రూపొందించాలని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీపై ఆరా తీశారు. అదే విధంగా విద్యార్థుల స్కూల్ యూనిఫాం కుట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. తనిఖీలో మండల తహసీల్దార్ వినయ లత, ఎంపిడిఓ జి జలేందర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలు,గర్భిణీలు,చిన్నారులకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



నర్సింహులపేట,మార్చి23 సూర్య మేజర్ న్యూస్. బాలింతలు ,గర్భిణులు, చిన్నారులకు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని దీంతో సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటారని కౌసల్యదేవిపల్లి సెక్టార్ సూపర్ వైజర్ మారంరాజు విజయ అన్నారు.శనివారం మండలంలోని బొజ్జన్నపేట అంగన్ వాడి కేంద్రంలో పోషన్ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారంరాజు విజయ మాట్లాడుతూ పోషకార లోపాన్ని నిర్మూలించడమే పోషణ అభియాన్ లక్ష్యమని, చిరుధాన్యాలతో కూడిన పదార్థాలు అందుబాటులో ఉండే ఆకుకూరలు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.మూడు నుంచి 6 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ కు పంపించాలన్నారు.ప్రీస్కూల్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమ, యాకమ్మ, కళావతి ఆశాలు ఉపేంద్ర,రత్నాబాయి ఆయాలు భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం



నెల్లికుదురు మార్చి 23 మేజర్ న్యూస్(సూర్య): గర్భిణీలు చిన్నా రులు పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలనిసెక్టార్ సూపర్వైజర్ మల్లీశ్వరి అన్నారు. శనివారం మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలోసర్దార్ సూపర్వైజర్ మల్లీశ్వరి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ లో ఫుడ్ ఎగ్జిబిషన్,ప్రీ స్కూల్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం మల్లీశ్వరి మాట్లాడుతూబాల్యారంభ దశలో ప్రీ స్కూల్ పైఅవగాహన కల్పించామని అన్నారు. ఉషారాణి మాట్లాడుతూ బాల్యవివాహాలు, లింగ వివక్షత, భ్రూణహత్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రాజుల కొత్తపల్లి ప్రైమరీ పాఠశాల హెచ్ఎం సోమిరెడ్డి,నెల్లికుదురు సెక్టార్ సూపర్వైజర్, పంచాయతీ సెక్రటరీయాకుబ్ రెడ్డి,మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సంధ్య, అంగన్వాడి టీచర్లు,ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.




## బోడ శ్రీను ని పరామర్శించిన బడే నాగజ్యోతి



మంగపేట, మార్చి 23, సూర్య(మేజర్ న్యూస్): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండ అమృత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మండలంలోని చుంచుపల్లికి చెందిన బోడ శ్రీనుని జడ్పీ చైర్ పర్సన్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి జగదీష్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. ఆమె వెంట ములుగు జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



చిట్యాల, మార్చి 23, మేజర్ న్యూస్: మండలంలోని చల్లగరిగలో అనారోగ్యంతో మృతి చెందిన బొంకూరి అయిలయ్య కుటుంబాన్ని శనివారం గండ్ర సత్తన్న కమిటీ సభ్యులు పరామర్శించి కుటుంబ సభ్యుడు రమేష్ కు రూ. 5016 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమం లో కమిటీ సభ్యులు సిరిపెల్లి నరేష్, నంబుల రంజిత్, దూదిపాల వాసుదేవరెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, అల్లె నాగరాజు, మామిడి అనిల్, మేకల రమేష్, సంగ రమేష్, గువ్వ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చట్టం దృష్టిలో ప్రతీ పౌరుడు సమానమే

**కేసముద్రం ఘటనపై**

**జిల్లా ఎస్పీ నిర్ణయం అభినందనీయం**



కేసముద్రం, మార్చి 23, మేజర్ న్యూస్ (సూర్య): ప్రస్తుత సమాజంలో చట్టం దృష్టిలో అందరూ సమానమే అని కేసముద్రం ఘటనలో మహబూబా బాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని, ఇలాంటి కఠినమైన నిర్ణయాలు అమలుచే యడం వల్ల పోలీస్ శాఖ పై సామాన్య ప్రజలకు భరోసా ఏర్పడుతుందని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం సమాజంలో ప్రతీ ఒక్కరూ గౌరవప్రదమైన జీవనం గడపడానికి, భావవ్యక్తీక రణ హక్కులను కల్పిం చిందని వాటిని కాలరాసే హక్కు ఎంతటివారిక యినా లేదని అన్నారు. గతంలో జిల్లాలో అన్యాయం జరిగిన సామాన్య ప్రజల పక్షాన విచారణ లు చేయకుండా రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ ధన దాహంతో అమాయక ప్రజలపై అన్యాయంగా కేసులు పెట్టి జైలుపాలు చేసిన సంఘటనలు ఎక్కువగానే ఉన్నాయని, ఇలాంటి ఘటనలపై జిల్లా ఎస్పీ దృష్టిసారించాలని కోరుతూ అవినీతి పోలీసులపై చట్టానికి లోబడి చర్యలు తీసుకున్న జిల్లా పోలీసు అధికారు లకు,పాత్రికేయ బృందాలకు జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పానుగంటి విష్ణువర్ధన్ పేర్కొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



జనగామ అర్బన్, మార్చి 23, సూర్య న్యూస్: పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు . జిల్లా విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ఘన్పూర్ లో గల బాలిక ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. పదవ తరగతి పరీక్షలలో భాగంగా మూడవ రోజున మొత్తం 41పరీక్షా కేంద్రాలలో జరిగిన గణితం పరీక్షలో జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 6698 మంది విద్యార్థులకు గాను 6692మంది హాజరయ్యారని, 6 గురు విద్యార్థులు గైరు హాజరు కావడం జరిగినదని తెలిపారు. హాజరు శాతం 99.91 శాతం గా నమోదైనట్టు కలెక్టర్ కు వివరించారు. అలాగే ప్రైవేటు (ఒకసారి ఫెయిల్ అయిన) విద్యార్థులు 04గాను 03గురు విద్యార్థులు హాజరు కావటం జరిగిందన్నారు. ఒక విద్యార్థి గైరు హాజరు కావటం జరిగినదన్నారు. పరీక్షల నిర్వహణను ప్రశాంతంగా, సజావుగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రత్యేక తనిఖీ బృందాలు 13 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించగా ఆరు పరీక్షా కేంద్రాలను తాను సందర్శించినట్లు డి.ఈ.ఓ. చెప్పారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి రాము, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్షల విభాగం రవికుమార్ తదితరులు ఉన్నారు.





## జాతీయ కార్యదర్శిగా అశోద భాస్కర్

నెల్లికుదురు మార్చి 23మేజర్ న్యూస్(సూర్య): మాలమహానాడు రాష్ట్రవిస్తృతస్థాయిమావేశంలో మాల మహానాడు జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా అశోధా భాస్కర్ నిఎన్నుకున్నారని మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ తెలిపారు. శనివారం హైదరాబాద్ ఘట్కేసర్ లోనికన్వెన్షన్ హాల్లోనెల్లికుదురు జాతీయ మాల మహానాడుమండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ఆధ్వర్యంలో మండల నాయకులు జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన అశోదా భాస్కర్ కిశాలువా కప్పిసన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నేడు ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ నర్సంపేట డిఈ శ్రీధర్, చెన్నారావుపేట ఏఈ జోగానంద్‌లు శనివారం తెలిపారు. మండలంలోని లింగగిరి, పాపయ్య పేట గ్రామాలలోని విద్యుత్ సబ్ స్టేషన్ లపరిధిలో ఉదయం 8:30 గంటల నుండి 10:30 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.

## రోగులకు సరైన సేవలు అందించాలి

### పరకాల ఎంపిడిఓ పెద్ది అంజనేయులు



పరకాల, మార్చి 23, సూర్య న్యూస్: పరకాల పరిసర ప్రాంతాలలో పేద ప్రజలు ఎక్కువ గా ఉంటారని డాక్టర్లు, సిబ్బంది రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని పరకాల ఎంపిడిఓ పెద్ది అంజనేయులు సూచించారు. శనివారం పరకాల ఎంపిడిఓ పెద్ది అంజనేయులు పరకాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శిం చారు. ఆర్ఎంఓ డాక్టర్ బాల కృష్ణ డాక్టర్ల ను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పెద్ది అంజనేయులు రోగులను వైద్యులు, నర్సులు వైద్య సేవల గురించి అడుగగా సదుపాయాలు బాగున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ సేవలను అభినందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





## నర్సరీలను తనిఖీ చేసిన ఎంపిడిఓ

పరకాల, మార్చి 23, సూర్య న్యూస్ : పరకాల మండలం పైడిపల్లి, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ నర్సరీలను పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ద అంజనేయులు ఏపిఓ ఇందిర తో కలిసి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పెద్ది అంజనేయులు మాట్లాడుతూ ఇప్పటి వరకు మొలకెత్తక ఖాళీగా ఉన్న బ్యాగులలో నారు తెచ్చి నాటాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం , సాయం త్రం నీళ్ల పట్టించాలని వాచర్ ఎప్పటి కప్పుడు కలపు మొక్కలు తొలగించాలని ఫిల్ అసిస్టెంట్ లను ఆదేశించారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలి

### నడికూడ పిఆర్ టియు అధ్యక్షులు అచ్చ సుదర్శన్



పరకాల, మార్చి 23, సూర్య న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని నడికూడ పిఆర్ టియు అధ్యక్షులు అచ్చ సుదర్శన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించడం శుభసూచకమన్నారు. డిఎస్సీ పరీక్షకు ముందే టెట్ నిర్వహించాలని నిర్ణయించిషెడ్యూల్ ప్రకటించారని చెప్పారు. టెట్ నిర్వహణపై ఉపాధ్యాయుల్లో అసంతృప్తి ఉందని తెలిపారు. 2010 తరువాత ఉపాధ్యా యులుగా ఎంపికైన వారు ఖచ్చితంగా టెట్ పాసై ఉండా లని నిబంధన తీసుకొచ్చిన విషయం తెలిసిందే. టెట్ సర్టిఫి కెట్ ఉంటేనే వారికి పదోన్న తులు కల్పించనున్నారని రాష్ట్రంలో చాలా మంది ఉపాధ్యా యులకు టెట్ సర్టిఫికెట్ లేదని దాంతో వారికి పదోన్నతులు నిలిపివేశారని పేర్కొన్నారు. ఇలాంటి ఉపాధ్యాయుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా టెట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణులు పొందిన ఉపాధ్యాయుల కు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## బెల్లంపల్లి, డోర్నకల్ ఎమ్మెల్యేలను కలిసిన ఇనగాల



పరకాల, మార్చి 23, సూర్య న్యూస్: వరంగల్ సీనియర్ నేత, పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచందర్ నాయక్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా కూడా చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో ఘనంగా సన్మానించారు.

### పత్తి పురం ఐసిడిఎస్ మాటేడు సెక్టార్ ఆధ్వర్యంలో

## ఘనంగా అక్షరాభ్యాసం



తొర్రూర్ మార్చ్ 23 మేజర్ న్యూస్ సూర్య: తోరూర్ మండలంలోని పత్తి పురం ఐ సి డి ఎస్ మాటేడు సెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం సూపర్వైజర్ జలగం సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సిడిపిఓ హైమావతి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు రక్తహీనత కలిగినటువంటి పిల్లలకు పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు ఆకుకూరలు గుడ్లు పాలు రుణ ధాన్యాలు రోజువారి ఆహారంలో కచ్చితంగా తీసుకోవాలని సూచించారు వాటి వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలియజేశారు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు గర్భవతులు ప్రతినిలా అంగన్వాడి సెంటర్లో బరువు చూసుకోవాలని పిల్లల ఎదుగుదల గురించి కార్యక్రమంలో ఆహ్వానం కల్పించారు తనంతరం భూకుమ్మడిగా పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం పిల్లలకు గర్భిణీ స్త్రీలకు అందించి పిల్లల భవిష్యత్తులో ఐదు సంవత్సరాలు గడిచిన తర్వాత ప్రభుత్వ పాఠశాలకు పంపించి బాగా చదువుకోవాలని ఉద్దేశంతో అంగన్వాడి సెంటర్లు దోహదపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శైలజ పద్మ జ్యోతి ప్రసూన సుభద్ర తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఇంటికి ఇంకుడుగుంత నిర్మించాలి




### భవిష్యత్ తరాలకు నీటి నిల్వాలు పెంచాలి

### ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల

ఆత్మకూరు : మార్చి 23, (సూర్య న్యూస్): భవిష్యత్ తరాలకు నీటి సమస్య తలెత్తకుండా ఉండాలంటే ప్రతి చోట ఇంకుడు గుంతలు నిర్మించాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ముందుగా పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ట్రైన్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తో పాటు డిఆర్డిఏ అధికారి నాగ పద్మజ పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయాల్లోని ఇంకుడు గుంతలను ఆమె పరిశీలించారు అలాగే ఉపాధి హామీ పథకంలోని రికార్డులను సాఫ్ట్ వేర్ ను పరిశీలించి ఏపీఓ రాజిరెడ్డి తగిన సూచనలు చేశారు. అలాగే స్వర్ణ భారతి మండల సమైక్య కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లోని వర్షం నీరు ఇండ్లలోని మురికి నీరు ప్రతి ఒక్క బొట్టు కచ్చితంగా భూమిలోకి ఇంకే విధంగా



ఇంకుడు గుంతలు నిర్మించాలనిఆదేశించారు. ప్రతి ఒక్కరు నీటి నిల్వాలు పెంచే విధంగా బాధ్యతగా వ్యవహరించాలని ఆమె సూచించారు డ్రైనేజ్ ఎండ్ లో ఇంకుడు గుంతలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, ఏపిఎం లలిత, ఈసీ రాము, టి ఏ లు సురేష్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

### రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

### టేకుమట్ల ఎస్ఐ ప్రసాద్

టేకుమట్ల మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (వి ) గ్రామ శివారు నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు టేకుమట్ల ఎస్సై గోగికారి ప్రసాద్ శనివారం తెలిపారు. ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపూర్ (వి )గ్రామం నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారనే విశ్వాసనీయ సమాచారం మేరకు రామకృష్ణాపూర్( వి ) గ్రామంలో తనిఖీలు నిర్వహించగా గ్రామపంచాయతీ సమీపంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేని రెండు ట్రాక్టర్లు పట్టుబడ్డాయని, అట్టి ట్రాక్టర్ డ్రైవర్ అయిన రామకృష్ణాపూర్ (వి )గ్రామానికి చెందిన నలి వెల నాగరాజు, టీఎస్ 03 ఈఎన్ 25 71 పైన, ఇంకో ట్రాక్టర్ డ్రైవర్ అయినా చెక్క వెంకటేష్ గ్రామం రామకృష్ణాపూర్ ( వి ) ఏపీ 36 ఎక్స్ 54 59 నెంబర్ గల ట్రాక్టర్ల పై అటుగా వెళుతున్న ఇద్దరు పంచుల సమక్షంలో కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ చలివాగు, మానేరు వాగు పరిసర ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, నిబంధనలు అతిక్రమించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే పీడీ యాక్ట్



నమోదు చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ కే చంద్రశేఖర్, కానిస్టేబుల్ ఎన్ మధుకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ఎన్నికలు,ప్రశాంతంగా నిర్వహించాలి

## మహబూబాబాద్, జిల్లా ఎస్పీ

## సుదీర్ రామనాద్ కేకన్

కొత్తగూడ మార్చి 23 మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా మహబుబాబాద్ జిల్ల పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటుు న్నామని మహబూబాబాద్, ఎస్ పి శని వారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్ల కు వచ్చిన, సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, మరియు ఆర్ పి ఎఫ్ సి బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాల పై నక్సల్స్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ పి హెచ్చరించారు.పార్లమెంట్ ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ పి తెలిపారు. జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, గంజా ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్ట్ దగ్గర, జిల్లా పరిధిలో ఆకస్మికంగా పకడ్బందీగా నాఖబంది, వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంతరువాత, గంగారం మండలం వైపు బైకు పై వెళ్తూ






మార్గమధ్యలో తిరుమలగండి వద్ద యువత క్రికెట్ ఆడుతుండగా వారితో సరదాగా క్రికెట్ ఆడి యువతను ఉత్తేజింపచేసారు. అలాగే స్వయముగా బైకు నడుపుతూ గంగారం మండలములో పర్యటించి సిబ్బందికి ఎలక్షన్ కు సంబంధించి సూచనలు చెసారు.ఈ కార్యక్రమంలో మహబుబాబాద్, డి.ఎస్.పి. ఎన్ తిరుపతి రావు ,గూడురు, సి,ఐ,బాబురావు ,మహబూబాద్ రూరల్ ,బయ్యారం సి ఐ లు ,మహబూబాద్ డివిజన్ పరిదిలోని ఎస్ ఐ లు ,పోలీస్ సిబ్బంది , సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.







# ఎంపీపీ రాజేశ్వరిపై నెగ్గిన అవిశ్వాసం

**- ఆర్డీవో సమక్షంలో ఎంపీపిపై అవిశ్వాస ఓటింగ్**

**- నివేదికను జిల్లా కలెక్టర్ కు అందిస్తాం**

**-తొర్రూరు ఆర్డీవో నరసింహారావు**

పెద్దవంగర మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య: ఎంపీపీ ఈదురు రాజేశ్వరిపై ఈనెల 5న ఎంపీటీసీలు అవిశ్వాసాన్ని ప్రకటించిన నేపథ్యంలో శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డీవో సమక్షంలో ఎంపీటీసీలు మెజార్టీతో అవి శ్వాసాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నరసింహారావు మాట్లాడు తూ. మండలంలో మొత్తం 9 ఎంపీటీసీలు ఉండగా వాటిలో ఇటీవల పెద్దవం గర ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయగా ఉన్న 8మంది ఎంపీటీసీలకు అవుతాపురం, పోచంపల్లి, గంట్లకుంట, బొమ్మక ల్లు, చిన్నవంగర, కొరిపెల్లి గ్రామాలకు చెందిన ఎంపీటీసీలలో అవుతాపురం ఎంపీటీసీ బొమ్మరబోయిన కల్పన యాదవ్, పోచంపల్లి ఎంపీటీసీ బానోతు విజయ, గంట్లకుంట ఎంపీటీసీ ఈరెంటి అనురాధ, బొమ్మకల్లు ఎంపీటీసీ బానోతు రవీందర్ నాయక్, చిన్నవంగర ఎంపీటీసీ మెట్టు సౌజన్య, కోరిపెల్లి ఎంపిటిసి ఎర్ర సబిత ఆరుగురు ఎంపిటిసిలు ఎంపీపీపై అవిశ్వాసానికి అనుకూలంగా చేతులెత్తి తమ ఆమోదాన్ని తెలిపారు. ఆమోద తీర్మానాన్ని ఎంపీటీసీ సభ్యులకు చదివి వినిపించారు. ఆమోదిత నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపించడం జరుగుతుందని, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుమాధవ్, తహసిల్దార్ మహేందర్, ఎంపీఓ సత్యనారాయణ, ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సూరయ్య, ఆర్ఐ లష్కర్ తదితరులు పాల్గొన్నారు.



**ఎంపీటీసీలకు అండగా కాంగ్రెస్**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, నెహ్రూ నాయక్**

ఎంపీపీ ఈదురు రాజేశ్వరిపై అవిశ్వాసాన్ని ప్రకటించి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీటీసీలకు పూర్తి మద్దతుతో పాటు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జాటోతు నెహ్రూ నాయక్ అన్నారు. శనివారం ఎంపీటీసీల అవిశ్వాస అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీటీసీలతో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎంపీటీసీలుగా గెలిచిన నాటినుండి ఎంపీపీ రాజేశ్వరి, తన భర్త ఆధిపత్యం, అరాచకాలతో ఎన్నో విధాల నష్టపోవడంతోనే జరిగిందన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఎంపీటీసీలకు సమూచితా స్థానం ఆ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కల్పనా యాదవ్, రవీందర్ నాయక్, సబిత, సౌజన్య, అనురాధ, విజయ, పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ వేణు, కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, నాయకులు కుమారస్వామి, శ్యామ్, సైదులు, శ్రీనివాస్, సతీష్ గౌడ్, గోపాల్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక డంపులు స్వాధీనం

చిట్యాల, మార్చి 23 మేజర్ న్యూస్: మానేరు వాగుల నుంచి అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపులను శనివారం పోలీస్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నిలువ చేసిన డంపు లను సీజ్ చేశారు. మండలం లోని కాల్వపల్లి, గిద్దెముత్తారం తండ, గోపాలపూర్, దూత్ పల్లి గ్రామాలలో ఎస్సై గంధమనేని శ్రావణ్ కుమార్ ఆర్ ఐ భాస్కర్ల రాజు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి నిల్వ చేసిన ఇసుక డంపులను చీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగుల నుంచి అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేసే వారిపై పీడీ యాక్ట్ కేసులు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణా పాల్పడితే ఎంతటి వారైనా వదిలిపెట్టి ప్రసక్తే లేదన్నారు. ఈ దాడులలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మికాంత్, కాని స్టేబుల్ సిద్ధార్థ తదితరులున్నారు.

# ఘనంగా పోషణ్ పక్షం



కేసముద్రం, మార్చి 23, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం పరిధిలోని పెనుగొండ సెక్టార్ అంగన్ వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ సూపర్ వైజర్ దుర్గ 1000 రోజుల ప్రాముఖ్యత,పిల్లల ఆహార ఆరోగ్యం తదితర విషయాల గురించి వివరించారు. కేసముద్రం పీహెచ్సీ వైద్యాధికారి టి. నంబి కిషోర్ పిల్లల ఆరోగ్యం,వ్యాధి నిరోధక టీకాలు,తల్లుల ఆహార ఆరోగ్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు,చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ దుర్గా, పీహెచ్సీ వైద్యాధికారి నంబి కిషోర్ తో పాటు ఏఎన్ఎం సుప్రియ, వివిధ అంగన్వాడీ కేంద్రాల టీచర్లు రాజమణి,లలిత, పుష్పలీల,కవిత, ఆశా కార్యకర్త సుజాత తోపాటు పలువురు అంగన్ వాడీ టీచర్లు,ఆశాలు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముద్దసాని నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి-శారద దంపతుల కుమారుడు రాహుల్ రెడ్డి నిశ్చితార్థ వేడుకలు సుచితా రెడ్డితో శనివారం జరిగాయి. ఈ వేడుకల్లో ప్రొఫెసర్ కోదండరాం పాల్గొని నూతన జంటను ఆశీర్వదించారు.

## కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి



పర్వతగిరి(మార్చ్ 23) సూర్య న్యూస్: పర్వతగిరి ఎస్సై వెంకన్న వివరాల ప్రకారం ముంజాలకుంట తండా కు చెందిన రమావత్ వెంకన్న(35) నూతనంగా తన నిర్మించుకుంటున్న ఇంటికి మోటర్ ను బిగించి వాటర్ లెవెల్ ఎక్కిస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అకస్మాత్తుగా మరణించారు. మృతుడి భార్య జ్యోతి కేసు నమోదు చేసుకుని పంచనామా నిమిత్తం ఎంజేయంకు మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు.

# జిల్లా సమీకృత కార్యాలయంలోనే కరువైన వసతులు




### కలెక్టరేట్‌లో కార్యాలయల సూచిక బోర్డులు ఏవి..!

### కలెక్టర్ రేట్‌లో 6 నెలలుగా పనిచేయని లిఫ్ట్ సేవలు

### ఇబ్బందులు పడుతున్న వృద్ధులు,స్త్రీలు, దివ్యాంగులు

### మరమ్మత్తులు చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత జిల్లా అధికారులు

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి23, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం ప్రారంభమై రెండు ఏండ్లు గడవక ముందే కలెక్టరేట్ లో ఉన్న ఒక లిఫ్ట్ సేవలు నిలిచిపోయాయి.మరో లిఫ్ట్‌ను నిత్యం అధికారులు, రాజకీయ నాయకులు, ఇతరులు ఉపయోగించుకుంటూ బిజీగా ఉంటుంది. కలెక్టరేట్ లో లిఫ్ట్ సేవల పరిస్థితి మూనాళ్ల ముచ్చటగా మారింది. లిఫ్ట్ పనిచేయక ఆరు మాసాలు గడుస్తున్న పట్టించుకునే నాథుడే లేకపాయా. దీంతో వివిధ పనుల నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వృద్ధులు,స్త్రీలు దివ్యాంగులు, మెట్లు ఎక్కలేక అనేక ఇబ్బందులు పడుతూ కలెక్టరేట్ లోనే సరైన సౌకర్యాలు లేకపోతే మిగిలిన ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితి ఏంటని చర్చించుకుంటున్నారు. ఇలా ఉండగా మూడంతస్తులతో కూడుకున్న జిల్లా సమీకృత భవనంలో గ్రౌండ్ ఫ్లోర్లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిపిఆర్ఓ కార్యాలయంతో పాటు సమావేశ మందిరాలు ఉన్నాయి. ఒకటో రెండో అంతస్థులో అన్ని సెక్షన్లకు సంబంధించిన కార్యాలయాలు ఉండగా ఆయా అధికారులను కలవడానికి ప్రతి రోజు వివిధ పనులపై కలెక్టరేట్ కు వచ్చే వృద్ధులు,స్త్రీలు,దివ్యాంగులు మెట్లు ఎక్కలేక లిఫ్ట్లు ఆశ్రయిస్తుంటారు. అంతేకాదు మరో లిఫ్ట్ బిజీగా ఉండడంతో అప్పుడప్పుడు కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ అధికారులు కూడా మెట్ల మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో సీనియర్ అధికారులకు, వృద్ధులకు, స్త్రీలకు మోకాళ్ళ నొప్పుల తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు. అలాగే జిల్లా అధికారులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే కొంతమంది స్త్రీలు, వృద్ధులు




మెట్ల ఎక్కలేక నిరుత్సాహంతో ఇంటికి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, లిఫ్ట్ సేవలు నిలిచిపోయి ఆరు మాసాలు కావొస్తున్న మరమ్మత్తులు చేయించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తొందరగా మరమ్మతులు చేయించి లిఫ్ట్ సేవలను అందుబాటులోకి తీసుకొని రావాలని,అలాగే కార్యాలయ జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### కలెక్టరేట్ లో కార్యాలయ సూచిక బోర్డులు ఏవి..!

ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ సమీకృత కార్యాలయానికి వస్తారు.కలెక్టర్ట్ కార్యాలయం ప్రారంభించి రెండేళ్లు కావొస్తున్న కార్యాలయంలో సమస్యల తిష్ట వేసి ఉంది.కలెక్టర్ట్ కార్యాలయంలో 3 అంతస్థుల భవనంలో 30 కార్యాలయాలు ఉన్నాయి. సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత కార్యాలయాధికారిని కలవాలంటే ఏ అంతస్తులో ఏ ఏ అధికారి ఎక్కడ ఉన్నారో తెలియక ప్రజలు ప్రతి ఫ్లోర్ లో అడిగి తెలుసుకోవడం లో ఇబ్బందులు పడుచున్నారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆయా శాఖలకు సంబంధించిన కార్యాలయాలను ఆయా అంతస్తులో ఉన్నాయని సూచిక బోర్డులును ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజలు కోరుచున్నారు.

# బ్రాహ్మణీయ పాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం ప్రజాస్వామ్యాన్ని, కాపాడుకుందాం

### సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య

### భగత్ సింగ్ 93వ వర్ధంతిలో వక్తుల ఉద్ఘాటన

కొత్తగూడ మార్చి 23 (మేజర్ న్యూస్ (సూర్య): దేశంలో బ్రాహ్మణి పాసిజానికి వ్యతిరేకంగా మోడీ తీసుకొస్తున్న సంస్కరణలకు వ్యతిరేకంగా యువకులు ప్రజలు ఉద్యమించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు భూర్క వెంకటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో పిడిఎస్యు పివైఎల్ కొత్తగూడ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు వెంకటయ్య,భగత్ శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిహెచ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ శ్రీశైలం లు మాట్లాడుతూ దేశం కోసం నూనూగు మీసాల వయసులో దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలన కు వ్యతిరేకంగా ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీరకిషోరం అని కొనియాడారు. భగత్ సింగ్, రాజగురువు, సుకదేవులు బ్రిటిష్ ప్రభుత్వాన్ని ముచ్చేముటలు పట్టించిన వీరులు అన్నారు.నేడు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలకై పోరాడుతూ నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దుకై పౌరసత్వ సవరణ బిల్లును



వ్యతిరేకిస్తూ ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మూలంగా కార్మికులతో పాటుగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని విమర్శించారు. మతం పేరుతో రాజకీయాన్ని చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాడని ఆరోపించారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతాంగం మీద ఉక్కు పాదం మోపడం సిగ్గుచేటని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవుల స్ఫూర్తి తో మోడీ తీసుకొస్తున్న సంస్కరణలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువకులు, ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు ఆగబోయిన నర్సక్క, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మంగన్న,లక్ష్మన్న, వెంకన్న, నారాయణరెడ్డి, స్వప్న, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.